# ప్రశాంతంగా ప్రారంభమైన 10 పరీక్షలు

## తొలిరోజు 19మంది గైర్హాజరు



ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న 10వ తరగతి పరీక్షలు సోమవారం ప్రొద్దుటూరులో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు తెలుగు /సంస్కృతం/ఉర్దూ పరీక్షను నిర్వహించారు. పట్టణంలో 10 పరీక్షల కోసం గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్, నడింపల్లి మున్సిపల్ హైస్కూల్, ఉర్దూ మున్సిపల్ హైస్కూల్, రామేశ్వరం మున్సిపల్ హైస్కూల్, వసంతపేట మున్సిపల్ హైస్కూల్, 2వ వార్డ్ మున్సిపల్ హైస్కూల్, నారాయణ స్కూల్ (గీతాశ్రమం వీధి), కొత్తకొట్టాల మున్సి పల్ హై స్కూల్, వైవిఎస్ మున్సిపల్ హైస్కూల్, అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్, రమణ మహర్షి, గౌతమ్ హైస్కూల్, వైఎంఆర్ కాలనీ శ్రీ చైతన్య, బొల్లవరం శ్రీ చైతన్య, శ్రీ చైతన్య (సినీ హబ్ సమీపం), దొరసాని పల్లె జడ్పీ హైస్కూల్, సెయింట్ జోసెఫ్స్ ఖాదరబాద్ జడ్పీ హైస్కూల్, గోపికృష్ణ హైస్కూల్ సెంటర్లుగా కేటాయించారు. మొత్తం 3,664 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి వుండగా 3645 మంది మాత్రమే హాజరై 19 మంది గైర్హాజరయ్యారు. కాగా పరీక్షలకు ఒక నిమిషం ఆలస్యమైనా అనుమతించరనే నిబంధన వుండటంతో విద్యార్థులు ముందుగా చేరుకుని వారి రూమ్ నంబర్, సీటింగ్ సరి చూసుకుంటూ హడావుడిగా కనిపించారు. సిసి కెమెరాల పర్యవేక్షణతో పాటు, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి



కడప కార్పొరేషన్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:

2014లో ఎన్నికల ముందు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటులో చట్టబద్ధత కల్పిస్తామని బీజేపీ అగ్ర నాయకులు హామీ ఇచ్చారని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా కన్వీనర్ మానికింది వెంకటేష్ అన్నారు. కానీ ఇంత వరకు చేయలేదన్నారు. తక్షణమే ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక బాలాజీనగర్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయాన్ని ముట్టడించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డికి వినతిపత్రం అందించారు. న్యాయబద్ధమైన మాదిగల డిమాండ్‌ను కేంద్రం దృష్టికి తీసుకెళ్లేందుకు రాష్ట్ర నాయకుల ద్వారా పంపిస్తామని బీజేపీ నాయకులు ఎల్లారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, ఇతర నాయకులు మాటిచ్చారు. తదనంతరం వెంకటేష్ మాట్లాడుతూ ఎంఆర్‌పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు భాజపా కార్యాలయాన్ని ముట్టడించినట్లు తెలిపారు. భారతీయ జనతాపార్టీ షెడ్యూల్డ్ కులాల వర్గీకరణకు అనుకూలమని చెబుతున్నారు. కాగా పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించే విషయంలో అడుగు కూడా ముందుకు వేయక పోవడం బాధాకరమన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజు బొమ్మై షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ విషయంలో సదాశివకమిషన్‌ను ఆమోదిస్తూ కేబినెట్‌లో నిర్ణయం తీసుకొని ఢిల్లీకి పంపించడం జరిగిందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల అసెంబ్లీలు తీర్మానాలు చేసే గతంలోనే ఢిల్లీకి పంపడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో జాతీయ స్థాయి నాయకత్వాన్ని ఒప్పించి ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శివయ్య మాదిగ, చిన్నయ్య మాదిగ, మాతయ్య మాదిగ, రాజు మాదిగ, రమేష్, జయచంద్ర, వి.హెచ్.పి.ఎస్ నాయకులు చెన్నై సుబ్బయ్య, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీముక్తి రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవములు

ప్రొద్దుటూరుఅర్బన్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు 4వ తేదీ మంగళవారం నుండి 14వ తేదీ శుక్రవారం వరకు జరుగుతున్నట్లు దేవస్థానం ధర్మకర్తల మండలి మరియు ఉత్సవ కమిటీ వారు ఒక ప్రకటనలో తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా జరుగు కార్యక్రమములు ఉదయం 8.00 గంటలకు స్వామివారికి సంకల్పము, విఘ్నేశ్వరపూజ, పుణ్యాః వాచకము, పంచ గవ్య ము, కంకణ ధార, దీక్ష ప్రవేశం, అఖండ దీపారాధన, అస్త్రరాజార్చనము జరుగును. సాయంత్రం 4 గంటలకు అంకురార్పణ,మృస్త గ్రహణం, అగ్ని ప్రతిష్టాపన, ధ్వజారోహణ, కార్యక్రమాలు జరుగును. రాత్రి 8గంటలకు ఎదురుకోళ్లు ఉత్సవం జరుగును.

# అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

## ఏఐటియుసి నాయకుల విజ్ఞప్తి



ప్రొద్దుటూరు ఏప్రిల్ 3, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు రూరల్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలియజేస్తూ రూరల్ సిడిపిఓ కు ఏఐటియూసి నాయకులు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా సోమవారం వినతిపత్రం అందజేశారు. రూరల్ ఐసిడిఎస్ పరిధిలోని చాపాడు మండలం కుచ్చు పాప అంగన్వాడి కేంద్రంలో కార్యకర్తగా పనిచేస్తున్న రుక్మిణమ్మకు 2022 ఆగస్టు అక్టోబర్ నవంబర్ నెలల కు సంబంధించి పెండింగ్ లో ఉన్న గౌరవ వేతనం తక్షణం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు అలాగే ఎదురు అంగన్వాడి కేంద్రంలో ఎం అమరావతి అంగన్వాడీ కార్యకర్తగా విధులు నిర్వహిస్తున్నదని అయితే మీ కేంద్రం నందు పనిచేస్తున్న విజయలక్ష్మి ఆయాగా ఐసిడిఎస్ వారు 2017 నవంబర్ నుండి నియమించారు కానీ ఈ ఆయా విజయలక్ష్మి 2022 ఏప్రిల్ నుండి ఇప్పటివరకు విధులకు హాజరు కావడం లేదన్నారు గత సూపర్వైజర్లకు పలుమార్లు సమస్యలు రాతపూర్వకంగా ఇచ్చిన ఎటువంటి చర్యలు లేవన్నారు ఈ కారణంగా అంగన్వాడి కేంద్రం నిర్వహణ మరియు ఐశ్వర్య స్వారీ సెక్టార్ సమావేశాలకు హాజరు కావాలన్నా తీవ్ర ఇబ్బందులను అమరావతి ఎదుర్కొంటుంది అని తెలిపారు సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకొని రుక్మిణమ్మ పెండింగ్ వేతనాలను ఇప్పించగలరని కొత్త ఆయాలు నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేసి విధులకు ఆటంకం కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

# దోస పంటను పరిశీలించిన అధికారులు



పీలేరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్తః

బాలంవారిపల్లె పంచాయతీ నాలేవారిపల్లె గ్రామంలోని రైతు రామకృష్ణ వేసిన దోసపంటను అధికారులు పరిశీలించారు. దోసపంటకు ఆసించినటువంటి కటిక తెగులు నివారణకు మందులను నీటిలో పిచికారిచేసి స్ప్రే చేయాలని తెలియజేశారు. తెల్లదోమ పేను బంక నివారణకు ఎకరానికి 30 పసుపు రగు జిగు రట్టలను ఏర్పాటుచేసుకోవాలని తెలియజేశారు. ఇప్పుడు ఎకరాకు రోజుకు ఒకటిన్నర కిలో చొప్పున 0-52-34 ఎరువును డ్రిప్ ద్వారా పంపించాలని తెలియజేశారు.

# స్థలం ఆక్రమిస్తున్నారని ఫిర్యాదు

కేవి.పల్లె,ఏప్రిల్ 3 ప్రభాతవార్తః

మండలంలోని జిల్లే ళ్లమంద పంచాయతీ కొత్తకురవపల్లెలో తనకు చెందిన స్థలం ఆక్రమించుకున్నారని సోమవారం సుండుపల్లె మండలం సుండుపల్లెకు చెందిన ఈశ్వరయ్య అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. తన పూర్వీకులు సంపాదించిన స్థలాన్ని స్థానికంగా ఉన్న కొందరు ఆక్రమించుకున్నారని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగిన ప్రయోజనం లేదని పేర్కొన్నారు. స్థానికంగా ఉన్నవారికి రాజకీయ అండదండలు ఉండటంతో తనకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# భూమి తగాదాలపై ఇరువర్గాలపై కేసు నమోదు

కలకడ, ఏప్రిల్ 3 ప్రభాతవార్తః

స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్సై తిప్పేస్వామి మాట్లాడుతూ కలకడ మండలంలోని కోన గ్రామ పంచాయతీ కోన గ్రామంలో నివాసం ఉన్న కత్తి రమణ అతని భార్య శారద అనే మహిళకు అదే గ్రామంలో నివాసం ఉన్న రామమోహన్ భార్య లలితమ్మలకు భూమి వివాదాలు ఉన్నాయని ఈభూమి వివాదల వలన ఇరువర్గాలు ఘర్షణ చేసుకుని కత్తి రమణను అతని భార్య శారదమ్మను లలితమ్మ ఆమె భర్త రామమోహన్, ఉపేంద్ర జాహ్నవి అనేవారు శారదమ్మను గాయపరిచారు. శారదమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామమోహన్, లలితమ్మ, ఉపేంద్ర, జాహ్నవిపై కేసు నమోదుచేశారన్నారు. రామమోహన్‌ను అతని భార్య లలితమ్మను వారి కుమారుడు ఉపేంద్ర, కుమార్తె జాహ్నవి నలుగురిని శారదమ్మ ఆమె భర్త కత్తి రమణ గాయపరిచారని లలితమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిపై కూడా కేసు నమోదుచేసినట్లు ఎస్సై తిప్పేస్వామి తెలిపారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

పీలేరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్తః

మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్, కోటపల్లె ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాల, వీఎస్ఎన్ సిద్ధార్థ, శ్రీకాకతీయ, నారాయణ, అయ్యప్పరెడ్డి కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం 10 పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యార్తులు ఉదయం 9గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. వారిని పోలీసులు తనిఖీలు నిర్వహించి పరీక్షా కేంద్రాలకు పంపారు. విద్యార్తులకు పరీక్షా కేంద్రాల్లో ఉపాధ్యాయులు అన్ని సౌకర్యాలు కల్పించారు.

# ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

దువ్వూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని పుల్లారెడ్డిపేటలోని జిల్లా పరిషత్ హైస్కూలు, కస్తూర్బా హైస్కూలు, దువ్వూరులోని జిల్లా పరిషత్ హైస్కూలులో 487 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా ముగ్గురు గైర్హాజరయ్యారని ఎంఈవో శివజ్యోతి తెలిపారు. 3 చోట్ల ప్రశాంతంగా పరీక్షలు జరిగాయన్నారు. కేంద్రాల వద్ద ఎస్సై రాఘవేంద్రారెడ్డి బందోబస్తు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేశామని కావునా పరీక్ష కేంద్రాల వద్ద ఎవరూ గుమికూడదన్నారు.

# మత సామరస్యానికి చిహ్నం పవిత్ర రంజాన్ మాసం

## – ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా



కడప కార్పొరేషన్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:

పవిత్ర రంజాన్ మాసం పుణ్య కార్యక్రమాలకు రహదారిలాంటిదని మత సామరస్యానికి చిహ్నమని ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎస్.బి.అంజాద్‌బాషా అన్నారు. ఏపీ ఎన్ఆర్టీఎస్ కోఆర్డినేటర్ సయ్యద్ అక్రం, వ్యాపారవేత్త షేక్ సమీవుల్లా ఆధ్వర్యంలో ఆదివారం దుబాయ్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు మంత్రి అంజాద్‌బాషా ఆయన అల్లుడు షేక్ ఉమైర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అంజాద్‌బాషామాట్లాడుతూ ఏపీ సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి మార్గదర్శకంలో ఏపీఎన్ఆర్టీఎస్ ఛైర్మన్ మేడపాటి వెంకట్ ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కోఆర్డినేటర్లు చక్కగా పని చేస్తున్నట్లు కితాబిచ్చారు. ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన సయ్యద్ అక్రం, షేక్ షమీవుల్లాకు అభినందనలు తెలిపారు. కార్య క్రమానికి దుబాయ్ వైకాపా కన్వీనర్ సోమిరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, షేక్ అబ్దుల్లా, ఫహీం, హరికిష్ణ, అబ్రార్ గఫార్, బ్రహ్మానందరెడ్డి, సయ్యద్ నాసర్, జాఫర్‌అలీ, ఖాదర్‌వలీ, ఉదయ్, శ్యాంరెడ్డి, రమణ, సందీప్ పాల్గొన్నారు.

# త్రుటిలో తప్పిన పెనుప్రమాదం

కమలాపురం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:



కమలాపురం నడిబొడ్డున ఉన్న రైల్వే ట్రాక్ వద్ద సోమవారం సాయంత్రం ఎర్రగుంట్ల నుంచి మిడుతూరు వైపు తారులోడుతో వెళ్తున్న టిప్పర్ రైల్వేట్రాక్ వద్ద రోడ్డుపై వేసిన స్పీడ్ బ్రేకర్ ఎక్కలేక వెనక్కు వేగంగా రావడంతో ఖాజీపేట వైపు వెళ్తూ వెనకవైపు ఆగి ఉన్న ఆయిల్ లోడు ట్యాంకర్‌ను ఢీకొంది. ట్యాంకర్ ముందు భాగంలో వైపర్ అద్దాలు ధ్వంస మయ్యాయి. ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి గాయాలు కానప్పటికీ టిప్పర్ వెనక ఇలాంటి పెద్ద వాహనం కాకుండా చిన్న చిన్న వాహనాలు ఉండి ఉంటే పెద్ద ప్రాణనష్టమే జరిగేదని స్థానికులు తెలిపారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న ఎస్సై చిన్నపెద్దయ్య అప్రమత్తమై తమ సిబ్బందిని సంఘటనా స్థలానికి పంపడంతో సిబ్బంది సుమారు అరగంట పాటు ప్రయత్నించినా ఆ టిప్పర్ ముందుకు వెళ్లలేక మొరాయించడంతో పోలీసులు శ్రమించి ఆ రెండు వాహనాలను పక్కకు మళ్లించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. సంఘటన పూర్వాపరాలు తెలియాల్సి ఉంది.

# లేగదూడల పెంపకంపై అవగాహన



దువ్వూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:

పశువులు, లేగదూడలపై రైతులు చాలా జాగ్రత్తలు తీసుకొని వాటిని పెంచాలని చిన్నపాటి జబ్బులు వచ్చినప్పుడు పశువైద్యాధికారులను సంప్రదించి మందులు వాడి నయం చేసుకోవాలని డీఎల్‌డీఏ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డా.రమేష్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చిన్నసింగనపల్లె గ్రామంలో లేగ దూడల ప్రదర్శన కానగూడూరు పశువైద్యాధికారి శ్రీహరి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి రమేష్ పాల్గొని పలు సూచనలు చేశారు. పాడి రైతులు లేగ దూడలపై అవగాహన పెంచుకోవాలని పెంపకం, వాటి రక్షణ, వ్యాధినిరోధక టీకాలు తదితర అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా లేగదూడలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పశు వైద్యులు శివరామిరెడ్డి, చిరంజీవి, శ్రీహరి, ఫణీంద్రారెడ్డి, ఉపసర్పంచ్ పద్మనాభరెడ్డి పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన వైద్యం

దువ్వూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:

మండలంలోని 23 గ్రామ పంచాయతీలలో 104 వాహనం ద్వారా ప్రజల వద్దకే మెరుగైన వైద్యంసేవలు అందిస్తున్నామని ఫ్యామిలీ వైద్యులు షేక్ రోషిని తెలిపారు. సోమవారం మండల పరిధిలోని చిన్నసింగనపల్లె గ్రామంలో 104 వాహనం ద్వారా రోగులకు సేవలందించారు. ఈ సందర్భంగా డా.మాట్లాడుతూ మండలంలోని రోజూ ఒక గ్రామంలో ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు మొత్తం 26 రోజులు గ్రామాలకు వెళ్తూ సాధారణ రోగాల నుంచి మధుమేహం, క్షయ, కుష్టు, మలేరియా, టైఫాయిడ్ తదితర వాటిపై అవగాహన కల్పించి మెరుగైన మందులు అందిస్తున్నామన్నారు. 104 వాహనం ద్వారా అందించే సేవలు ప్రజల నుంచి విశేష స్పందన ఉందన్నారు. ఈ ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా దాదాపు 14 రకాల వైద్య పరీక్షలు, 65 రకాల మందులను అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సచివాలయ సీహెచ్‌వో హరిచందన, ఎగ్జిక్యూటీవ్ అధికారి రామచంద్రారెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 12 మంది గైర్హాజరు

కేవి.పల్లె, ఏప్రిల్ 3 ప్రభాతవార్తః

మండలంలోని గ్యారంపల్లె గురుకుల పాఠశాల, కేవి.పల్లె, ఉన్నత పాఠశాల ఆదర్శ పాఠశాలలో సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఈసందర్భంగా మూడు కేంద్రాలలో 12 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. 455 మంది కి 443 మంది కి హాజరైనట్లు తెలిపారు.

# కల్వర్టును ఢీకొన్ని కారు...వ్యక్తి మృతి

ఖాజీపేట ఏప్రిల్ 3, ప్రభాతవార్త



ఖాజీపేట మండలం, నందిపాడు బిల్డింగ్స్ సమీపంలోని కల్వర్టును కారు ఢీకొట్టింది మైదుకూరు నుంచి కడపకు వెళుతుండగా అదుపు తప్పిన కారు కల్వర్టును ఢీకొంది ఈ ప్రమాదంలో కారు నుజ్జు నుజ్జు అవ్వగా ఒకరు మృతి చెందారు. మృతుడు కళ్యాణ్ రెడ్డి(35) సంవత్సరాలు చిన్న చౌక్ వాసిగా గుర్తింపు. సహాయక చర్యల్లో పాల్గొన్న,ఖాజీపేట తహశీల్దారు రమణారెడ్డి యస్ఐ కులాయప్ప

# మా నమ్మకం నీవే జగనన్నపై అవగాహన కల్పించండి

పెద్దతిప్ప సముద్రం ఏప్రిల్ 3, ప్రభాతవార్త



పెద్ద తిప్ప సముద్రం మండలంలోని రంగసముద్రం. మడుమూరు రామాల సచివాలయాల గ పరిధిలో వైసీపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా ఒకవేళ ఆ కుటుంబం లబ్ది పొంది ఉంటే వారి అనుమతితో నువ్వే మా నమ్మకం జగనన్న స్టిక్కర్లను అంటించాలని ఈ కార్యక్రమం ఒక ఉద్దేశం అని ఎంపీపీ జి. మహమ్మద్. జడ్పిటిసి ఉంగరాల శివన్న. సచివాలయాల మండల కన్వీనర్ డ్రిప్ రమణ లు తెలిపారు. వైసీపీ ప్రజా ప్రతినిధులు. సచివాలయాల గృహసారుదులు. వాలంటీర్లు లతో అవగాహన సదస్సుల కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి సాధ్యమంటూ గతంలో జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర నిర్వహించి ప్రజలు పడుతున్న కష్టాలను నేరుగా తెలుసుకుని నేను విన్నాను నేను చూశాను భరోసా ఇచ్చి ప్రజల కోసం నవరత్నాల పథకాలు అమలు చేస్తున్నట్లు వారు తెలిపారు. అయితే త్వరలోనే తంబళ్లపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి పి టిఎం మండలంలో త్వరలోనే మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమానికి శ్రీకరం చేసేందుకు పిటిఎం మండలానికి పర్యటిస్తున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు భాస్కర్ నాయుడు. రామానుజులు. ఎంపీటీసీలు సుజాత సుబ్రహ్మణ్యం. ఆనంద్ రెడ్డి. వాటర్ షెడ్ చైర్మన్ శ్రీనివాస రెడ్డి. కో ఆప్షన్ ఖాదరవల్లి.వైసిపి నాయకులు కొట్టి మల్లికార్జున. సాధిక్ భాష. మాజీ సర్పంచ్ శంకర దొరగుంట్ల వారి పల్లి శంకర్ రెడ్డి. సచివాలయాల కన్వీనర్లు నాగలక్ష్మిరామ్ రెడ్డి. లక్ష్మీపతి శివ. వాలంటీర్లు. గృహసారథులు వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నాపత్రం లీక్‌పై సమగ్ర విచారణ జరిపించాలి



కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:

కడప జిల్లాలో మైదుకూరు నియోజకవర్గం బి.మఠంలో పదో తరగతి పరీక్షల్లో మొదటి రోజు తెలుగు ప్రశ్నాపత్రం లీకైన ఘటనపైన తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని అందుకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో జిల్లా విద్యా శాఖాధికారి డీఈవో కార్యాలయం వద్ద తెలిపారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న జిల్లా కార్యదర్శి నాగేంద్రబాబు మాట్లాడుతూ పదో తరగతి తెలుగు ప్రశ్నా పత్రం పరీక్ష మొదలైన గంట గడవకముందే జిరాక్స్ సెంటర్‌లోకి వచ్చిందని ఈ సంఘటన బి.మఠంలో పరీక్ష కేంద్రం వద్ద జరిగిందని అందుకు కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నగర నాయకులు విష్ణువర్ధన్, నరసింహ పాల్గొన్నారు.

# ఏపీ ప్రభుత్వంలోనే వైద్యానికి పెద్దపీట

## – కార్పొరేటర్ బాలస్వామిరెడ్డి



కడప కార్పొరేషన్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:

ఏపీ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వైద్యానికి పెద్ద పీట వేస్తున్నట్లు 40వ డివిజన్ కార్పొరేటర్ బాలస్వామిరెడ్డి అన్నారు. ఆరోగ్య ఏపీగా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. జన్మించే ప్రతి బిడ్డ ఆరోగ్యవంతంగా ఉండడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సోమవారం కడప నగరంలోని 40వ డివిజన్ మరియాపురం-1వ సెంటర్‌లో పోషణ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ తల్లులకు గర్భవతులకు న్యూట్రిషన్ గురించి చిరుధాన్యాల గురించి వివరించారు. అలానే ఆరోగ్యంగా ఉన్న పిల్లలకు సంబంధించి పిల్లల తల్లులకు నలుగురికి రూ.4వేలు బహుమతిగా అందించారు. ఎస్ఎస్‌వై సుకన్య సమృద్ధి పథకం కింద ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో సునంద, సూపర్‌వైజర్ బాబు చాంద్, లక్ష్మీదేవి, రాధా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడప బార్ ప్రెసిడెంట్‌గా జీవీ రాఘవరెడ్డి

## – ఉపాధ్యక్షుడిగా టీఎస్ బాలసుబ్రమణ్యం

## – జనరల్ సెక్రటరీగా కేవై కెనడీ ఎన్నిక



కడప లీగల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:

కడప న్యాయవాదుల సంఘానికి సోమవారం ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికల్లో న్యాయవాద సంఘం అధ్యక్షుడిగా జీవీ రాఘవరెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా టీఎస్ బాలసుబ్రమణ్యం, జనరల్ సెక్రటరీగా కేవై కెనడీలు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి నిరంజన్‌కుమార్ ధ్రువీకరించారు. న్యాయవాదుల సంఘానికి ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికలు ఎంతో ఉత్కంఠంగా కొనసాగాయి. అధ్యక్ష స్థానానికి జీవీ రాఘవరెడ్డి, గుర్రప్ప నాయు డు పోటీ చేయగా జీవీ రాఘవరెడ్డి కనీస ప్రత్యర్థి బొగ్గుల గుర్రప్పనాయుడుపై మెజార్టీ సాధించి విజయం సాధించారు. ఉపాధ్యక్ష స్థానానికి టీఎస్ బాల సుబ్రమణ్యం, ఉమాదేవి, చంద్రమోహన్‌లు పోటీ చేయగా బాలసుబ్రమణ్యం తమ ప్రత్యర్థులపై మెజార్టీ విజయం సాధించారు. కీలకమైన జనరల్ సెక్రటరీ స్థానానికి కేవై కెనడీ, శ్రీమతి చంద్రవదనలు పోటీ చేయగా కేవై కెనడీ చంద్రవదనపై మెజార్టీ విజయం సాధించారు. ట్రెజరర్-1గా భువన ఏకాదశరెడ్డి, ట్రెజరర్-2 విజయ్‌కుమార్, కల్చరల్ సెక్రటరీగా చెన్నారెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరి స్థానాలకు ఎవరూ పోటీగా నామినేషన్ దాఖలు చేయకపోవడంతో ఎన్నికల అధికారి కె.నిరంజన్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ప్రత్యక్ష ఎన్నికలకు ధీటుగా న్యాయవాద సంఘానికి అధ్యక్ష, ఉపాధ్యక్ష, ప్రదాన కార్యదర్శి స్థానాలకు నువ్వా, నేనా అనే విధంగా ఎన్నికలు జరిగాయి. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి న్యాయవాదులు వారు పోటీ చేయదలచిన స్థానాలకు పోటీ చేస్తున్నట్లు సహచర న్యాయవాదులను మద్దతు కోరుతూ సీనియర్ న్యాయవాదులు, జూనియర్ మహిళా న్యాయవాదు లను అభ్యర్థిస్తూ వచ్చారు. సీనియర్ న్యాయవాదులు కె.నిరంజన్ కుమార్ ఎన్నికల అధికారిగా కె.వెంకటేశ్వర్‌రెడ్డి, హరిగణేష్‌లు సహాయ ఎన్నికల అధికారులుగా వ్యవహరించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ సరళి జరిగింది. ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న న్యాయవాదులు ఉదయం నుంచి కోర్టు ఆవరణలో ఓటు హక్కు కలిగిన అభ్యర్తులను అభ్యర్తిస్తూ మధ్యలో ఓట్ల సరళిని పరిశీలించారు. సాయంత్రం న్యాయవాద సంఘం అధ్యక్షునిగా జీవీ రాఘవరెడ్డి, ఉపాధ్యక్షుడిగా బాల సుబ్రమణ్యం, జనరల్ సెక్రటరీగా కేవై కెనడీలు తమ సమీప ప్రత్యర్తులు మెజార్టీ విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి కె.నిరంజన్‌కుమార్, సహాయ ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన వెంకటేశ్వర్‌రెడ్డి, హరిగణేష్ తదితరులు గెలిచిన అభ్యర్థులను ధ్రువీకరిస్తూ పత్రాలు అందించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంత న్యాయవాద సంఘం ఎన్నికలు జరిపారు. విజయం సాధించిన అభ్యర్థులకు న్యాయవాదులు అభినందనలు తెలిపారు.



# సమస్యల పరిస్కారమే స్పందన లక్ష్యం

## ఎంఎస్ఓ నాగరాజు



గోపవరం,ఏప్రిల్ 3 ప్రభాతవార్త;

సమస్యల పరిస్కారమే స్పందన ప్రధాన లక్ష్యం అని మండల ప్రత్యేకాధికారి ఎం, నాగరాజు అన్నారు. మండల కాంప్లెక్స్ లోని ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం స్పందనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఆయా శాఖాదికారులు ప్రతి వారం నిర్వహించే స్పందనా కార్యక్ర మంలో అందుబాటులో ఉంటారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగ పర చుకోవాలన్నారు. ఎంపిడిఓ హరినారాయణ మాట్లాడుతూ ప్రజలకు ఏర్పడే సమ స్యలను ఎప్పటి కప్పుడు పరిస్కరించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తూన్నామన్నారు .కార్యక్రమంలో ట్రాన్సుకో ఏఈ చెన్నయ్య. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవి, హెల్త్‌సూపర్ వైజర్ శివరామిరెడ్డి, పిఆర్ఏఈ చిట్టిబాబు,ఏపిఓ జయచంద్ర,ఎపిఓ శివప్రసాద్, ఎంఈఓ చెన్నయ్య,ఎంఎస్ఓ డాక్టర్ విక్టర్ మనోహర్,ఆయా శాఖాది కారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ళస్థలాలు సౌకర్యంగా ఉండే ప్రాంతాల్లో ఇవ్వండి

### స్పందనలో ఆర్డీఓకు ప్రజలు విన్నపం



మదనపల్లె, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :

నిరుపేదలకు ఇచ్చే ఇండ్లస్థలాలు సౌక ర్యంగా ఉండే ప్రాంతంలో ఇవ్వాలని స్పం దనాలో ఆర్డీఓ ఎం ఎస్. మురళికి బి.కొత్త కోట మండ లం కోటావూరు గ్రామ పంచాయతీ చౌటకుంటపల్లె గ్రామప్రజలు విన్నవించారు. సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద వారు నిరసన తెలిపి ఆర్డీఓకు విన తిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గ్రామ సమీ పంలో రిజర్వాయర్ నిర్మాణా నికి భూములు కోల్పోతున్నామని ప్రభుత్వం మం జూరు చేసే ఇండ్లకు సంబం ధించి తగువైన స్థలాలు ఇవ్వాలని విన్నవించారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ స్థానిక రెవెన్యూ అధికారులతో విచారణ జరిపి న్యాయం చేస్తామన్నారు. అనం తరం స్పందనాలో వివిధ సమస్యలపై ఆర్డీఓ అర్జీలను స్వీకరించారు. సమస్యల విన్నపాలు ఆధారాలతో కూడిన అర్జీలు ఇవ్వాలని తెలిపారు. రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రజలు విన్నవించిన సమస్యలపై క్షేత్రస్తాయిలో విచారణ జరిపి న్యాయం చేస్తామన్నారు.

## నీటి సమస్యపై ఎంపిడిఓ కార్యాలయం ముట్టడి



మదనపల్లె, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

నీటి సమస్య తీర్చాలంటూ రూ రల్ మండలం కోళ్ళబైలు గ్రామ పంచా యితీ పరిధిలోని అమ్మచెరువుమిట్ట దిగువ ప్రాం త ప్రజలు సోమవారం ఎంపిడిఓ కార్యా లయాన్ని ముట్టడించారు. సమారు 2 గంటలుపాటు కార్యాల యం ముందు ధర్నా నిర్వహించి నీటి ఎద్దడి తీర్చాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత ప్రజలు క్రిష్ణ మూర్తి, సిద్దయ్య, సుబ్బయ్యలు మా ట్లాడుతూ సొంత నిధులతో వంద ఇండ్లకు సంబంధించి పైపులైన్‌లు నిర్మిం చుకొన్నామని, అధికా రులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో పైపులైన్ల ద్వారా నీరు వదలడం లేదన్నారు. గత ఆరునెలలుగా నీటిసమస్యతో తీవ్ర ఇబ్బందులు పడు తున్నామన్నారు. ట్యాం కులో నీరున్నా పైపులైన్ ద్వారా నీరు రాకపోవడం వల్ల తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. కార్యక్రమంలో రమేష్, రెడ్డిసుబ్రమణ్యం, శ్రీదేవి, క్రిష్ణవేణి, హరి, రాశి పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

### మున్సిపల్ ఛైర్‌పర్సన్, కమిషనర్‌కు నాయకులు విన్నపం



మదనపల్లె, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :

మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయిం చాలని వాల్మీకి సంఘం రాష్ట్ర వ్యవ స్థాపకులు పులిశ్రీనివాసులు సోమవా రం స్పందనాలో మున్సిపల్ ఛైర్‌పర్సన్, కమిషనర్‌కు విన్నవించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అనగారిన వర్గాల ప్రజల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన జ్యోతి రావు పూలే విగ్రహం ఏర్పాటుకు మున్సిపల్ అధికారులు సహకరించి స్థలం కేటాయిం చాలన్నారు. కమీషనర్ ప్రమీళ, ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి చొరవ చూపి స్థలం మంజూరు చేపాలన్నారు. స్థలంలో పాటు విగ్ర హం ఏర్పాటుకు అధికారులు అను మతులు ఇవ్వాలని కోరారు. రాబోయే మున్సి పల్ సమావేశపు హాలులో మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహ ఆవిష్కరణకు అను మతులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జయసింహా, మంజు, భాస్కర్, రెడ్డిశేఖర్, బావాజి, నాగరాజు పాల్గొన్నారు.

## ఆర్టీసి వన్ డిపో మార్గాల్లో లక్కిడ్రా

### విజేతలకు బహుమతులు ప్రధానం



మదనపల్లె, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :

మదనపల్లె ఆర్టీసి వన్ డిపో పరిధిలోని బి.కొత్తకోట, తంబళ్లపల్లె మర్గాలకు గానూ మార్చి నెలకు సంబంధించి సోమ వారం లక్కిడ్రా తీయడం జరిగిందని డిపో మేనేజర్ ఎం.వెంకటరమణారెడ్డి తెలిపారు. చౌడసముద్రం సర్పంచ్ జయచంద్రా రెడ్డి, కాంట్రాక్టు రాజారెడ్డిల చేతుల మీదుగా మదనపల్లె బస్‌స్టేషన్ నందు లక్కిడ్రా తీయడం జరిగిందన్నారు. లక్కిడ్రాలో విజేతలైన వారికి బహు మతులు ఇవ్వడం జరిగిందన్నారు. బి.కొత్తకోట మార్గంలో నారాయణ మూర్తి, పి.శ్రీనివాసరెడ్డి, ఎస్.లావణ్య, తంబళ్ళపల్లె మా ర్గంలో ఎం.శంకర్, ఎం.రమణ, సురేంద్ర విజేతలుగా నిలిచారన్నారు. వీరు డిపో కు వచ్చి బహుమతులు తీసు కోవాలని తెలిపారు.

## 'వార్త' కథనానికి కదలిన నాయకులు, అధికారులు

**బస్టాండు కూడలిలో మరుగుదొడ్ల నిర్మాణం ఎప్పుడో? అని వచ్చిన కథనానికి అధికారుల్లో కదలిక**

**ఎంపిపి అధ్యక్షత కదలిన నాయకులు, అధికారులు**

**వీలైనంత త్వరలోనే మరుగుదొడ్ల నిర్మాణం పనులు పూర్తి**

**ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి హామీ**



నందలూరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :

నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె గ్రామ పంచాయతి బస్టాండు కూడలిలో బస్టాండు ప్రారంభమై ఇన్నాళ్లవుతున్నా స్త్రీలకు, పురుషులకు, వయోవృద్ధులకు మరుగుదొడ్డి లేకపోవడం ఎంతో అవమానకరమని, ఎంతో బాధకరమని పలుమార్లు కాంప్లెక్సు నిర్మాణానికి ప్రయత్నాలు చేసి అడ్డంకులు ఎదురై ఆక్రమణదారుల రాజకీయ ఒత్తిడి వల్ల సులబ్ కాంప్లెక్సు నిర్మాణం ఆగిపోయిన మాట ఏమైనప్పటికి ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి ఆ ప్రాంతం పరిశీలించి యుద్ధప్రాతిపదికన సులబ్ కాంప్లెక్సు నిర్మాణం చేపట్టాలని అధికారులను, నాగిరెడ్డిపల్లె సర్పంచ్ జంబు సూర్యనారాయణను కోరారు. తదనంతరం సచివాలయ ఇంజనీరింగ్ సిబ్బంది, డిఇ రవికుమార్, ఎలక్ట్రికల్ ఎఇ సుబ్రమణ్యంలతో కలిసి స్థల పరిశీలన చేసిన అక్కడ ఎదురవుతున్న అవాం తరాలను యుద్ధ ప్రాతిపదికన తొలగించి ఏర్పాటుకు వీలైనంత త్వరగా ముగిం చాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఒక బోరు ప్రధాన కార్యదర్శి సయ్యద్‌అమీర్, బిసి నాయకులు విజేయుడు, మండల కోఆప్షన్ సభ్యులు సలీంఖాన్, తుమ్మలశ్రీధర్‌గౌడ్, నాగిరెడ్డిపల్లె యూత్ సింటు, కసిరెడ్డి, సురేష్, సునీల్, హరి తదితరులు పాల్గొన్నారు.

## ఇందరమ్మ కాలనీలో వీధి లైట్లు ఏర్పాటు



పీలేరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్తః

కలికిరి పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో వార్డు మెంబర్లు ఖాదర్‌బాష, విశ్వనాధలు పంచాయతీ నిధులతో వీధి లైట్లు మరమ్మతులకు గురినవే కాకుండా కాలనీలో వీధి లైట్లు ఏర్పాటుచేసినట్లు వారు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆదేశాలతో ఇందిరమ్మ కాలనీలో ఇల్లు లేని నిరుపేదలకు, కొత్తగా వివాహం జరిగిన జంటలు నిరుపేదలను గుర్తించి జగనన్న పథకంలో ఇళ్లు మంజూరు చేసేందుకు కషిచేస్తున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో విద్యుత్ శాఖ అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

### కేంద్రాలను పరిశీలించిన ఆర్డీఓ మురళి



మదనపల్లెక్రైం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :

మదనపల్లె డివిజన్‌లో పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులు 8గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకొన్నారు. మదనపల్లెలోని పలు పరీక్షా కేంద్రాలను మదనపల్లె ఆర్డీఓ మురళి, ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన బల్లలు, లైటింగ్, తాగునీరు వంటి సౌకర్యాలపై ఆర్డీఓ ఆరా తీశారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌళిక సదుపాయాలు కల్పించాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. డివిజన్‌లో 40 కేంద్రాల్లో 9693మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 283మంది విద్యా ర్థులు గైర్హాజరు అయ్యారు. ఇన్విజిలేటర్లు, చీఫ్లను పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు అనుమతించలేదు. పట్టణంలో 19 కేంద్రాల్లో పరీక్షలు జరిగాయి. ఇందులో 4576 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 52మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదు.

## రాహుల్‌గాంధీకి రెండేళ్ళ జైలుశిక్షపై నిరసన



మదనపల్లెక్రైం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వంపైన సూరజ్ జిల్లా కోర్టు రాహుల్‌గాంధీకి రెండు సంవత్సరాలు జైలుశిక్ష, పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయడంపై మదనపల్లె పట్టణంలోని పట్టణఅధ్యక్షులు రెడ్డిసాహెబ్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేల్పుల శ్రీధర్ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు. భారతీయ జనతాపార్టీ సేల్ ఇండియా ప్రోగ్రాం పెట్టి ఎయిర్ పోర్టు, ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్ అనేక కార్యాలయాలు సేల్ ఇండియా ప్రోగ్రాం పెట్టింది. దీనిపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు నిరసనలు చేయడం జరిగిం దన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుంపు, కరాటే పోటీల్లో విజయభారతి స్కూల్ విద్యార్థుల ప్రతిభ




మదనపల్లెక్రైం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :

ఆల్ ఇండియా కుంపు జేకేడి కరాటే పోటీల్లో స్థానిక విజయభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపినట్లు కరాటే మాస్టర్ ఏఆర్ సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరులో ఆదివారం జరిగిన ఆల్ ఇండియా జేకేడి కుంపు కరాటే పోటీల్లో విజయభారతి స్కూల్ విద్యార్థులు రెండు బంగారు పతకాలు, రెండు సిల్వర్ పతకాలు, 1 బ్రాంచ్ పతకం సాధించి నట్లు తెలిపారు. బంగారుపతకాలు సాధించిన విద్యార్థులు బి.రెడ్డిపల్లవి, సిహెచ్. హరిక్రిష్ణ, సిల్వర్ పతకాలు సాధించిన విద్యార్థులు పి.రుద్రతన్విహ, ఆప్రా అంజుమ్, బ్రాంజ్ పతకాలు సాధించిన విద్యార్థి రెడ్డిగౌస్‌లు వీరిని విజయభారతి స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.సేతు, బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి, కరాటే మాస్టర్ డాక్టర్ ఏఆర్.సురేష్, కోచ్ ఎం.మణిసాయి, పట్టణ ప్రముఖులు అభినందించారు.

## ప్రొద్దుటూరు ఆచారికాలనీలో ఇదేమీ ఖర్మ

ప్రొద్దుటూరు ఏప్రిల్ 3, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలోని గోపవరం పంచాయతీ ఆచారి కాలనీలో నిర్వహించిన ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. అలాగే ప్రజా సమస్యలను తెలుసుకుం టూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ టిడిపి అధ్యక్షులు ఇవి సుధాకర్ రెడ్డి రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్ల బోతుల నాగరాజు, మార్తల వీర ప్రతాపరెడ్డి, మార్తల సుబ్బారెడ్డి, జిసీ పుల్లయ్య, కృష్ణారెడ్డి, ఉండేల ఓబులరెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ స్టోర్ వెంకటేష్, దేశి రెడ్డి గురువు రెడ్డి, మండల కన్వీనర్ బోడెల బాబుల రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసుల యాదవ్, తమ్మిశెట్టి సురేంద్ర మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సులు



కడప లీగల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:

నగరంలోని ప్రభుత్వ బాలుర వసతి గృహం, ప్రభుత్వ పరిశీలన గృహాన్ని సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీని యర్ సివిల్ జడ్జి ఎస్.కవిత తనిఖీ చేసి పిల్లలకు అందు తున్న వసతి, సదుపాయాలను అడిగి తెలుసు కున్నారు. వంటశాలను, వసతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేసి మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధి కార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహ పూర్వక న్యాయ సేవలు పథకం 2015 గురించి వివరించారు. లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం, ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. వేసవి లో పిల్లల ఆరోగ్య విషయాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్య క్రమంలో ప్రభుత్వ బాలుర వసతి గృహం సూపరింటెండెంట్ వైద్యాధికారి, సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్థులను ఆదరిద్దాం



లక్కిరెడ్డిపల్లె, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:

క్షయ వ్యాధిగ్రస్థులను ఆదరించి వారికి సహకరించాలని కమ్యూనిటీ హాస్పి టల్ డెంటల్ డాక్టర్ కీర్తిరెడ్డి పేర్కొన్నారు. రాయచోటి లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో సోమవారం క్షయ వ్యాధిగ్రస్థులకు లయన్స్ క్లబ్ అధ్యక్షులు మహ్మద్ న్యూట్రిషన్ పోషక పదార్థాలను పదిమందికి కిట్లను అందజేశారు. ఈ సంద ర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మహ్మద్ మాట్లాడుతూ ఆసుపత్రి యందు 15 మంది టీబీ రోగులను డా.శ్యాంసుందర్‌రెడ్డి కీర్తిరెడ్డి దత్తత తీసుకొని వారికి రూ.700 విలువ చేసే న్యూట్రిషన్ ఫుడ్‌ను అందజేస్తున్నారు. ఈ సందర్భంగా డా.కీర్తిరెడ్డి మాట్లాడుతూ న్యూట్రిషన్ ఫుడ్ రోగికి ఎంతో బలం ఇస్తుందని ఇలాగే తమ వంతు సహాయ సహకారాలు ప్రతి నెల అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ నీలోఫర్ బేగం, డా.శ్రీనివాసరెడ్డి, డా.సుభాషిణి, జీవన్‌కుమార్, ఎల్‌టీ ప్రసాద్, టీబీ యూనిట్ సూపర్‌వైజర్ హరి, సిబ్బంది పాల్గొన్నారు.

## చదిపిరాళ్ల భూపేష్‌కు సన్మానం



జమ్మలమడుగు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:

మైలవరం మండలం దన్నవాడ గ్రామంలో ఎద్దుల బండలాగుడు పోటీల కార్యక్రమంలో జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పాల్గొ న్నారు. సోమవారం ఆయన్ను క్లాస్ 1 కాంట్రాక్టర్ చిన్న గోవిందు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కొండయ్య యాదవ్, పాపిరెడ్డి, లీగల్ ప్రధాన కార్యదర్శి సూర్య పెద్దిరాజు, అంకాల్ భూపేష్‌ను సన్మానించారు. గెలుపొందిన ఎద్దుల యజమా నులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జమ్మలమడుగు నియో జకవర్గ తెదేపా నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ

జమ్మలమడుగు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:

ముద్దనూరు మండలంలోని కె.తిమ్మాపురం, పెనికలపాడు-2 రైతు భరోసా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించినట్లు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ ప్రతి నెల మొదటి వారంలో మండలంలోని అన్ని ఆర్బీకేలను పరిశీలించి రికార్డులను తనిఖీ చేసి సిబ్బంది పని తీరును పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఆర్బీకేల ద్వారా అమలు చేసే అన్ని రికార్డులను అప్డేట్ చేసి ఉంచుకోవాలని సిబ్బందికి తెలిపారు. పీఎం కిసాన్ పథకానికి సంబంధించి పెండింగ్ ఉన్న రైతులను గుర్తించి ఈకేవైసీ ప్రక్రియ వంద శాతం పూర్తి చేయాలని తెలిపారు. మరణించిన రైతుల వివరాలను పీఎం కిసాన్ పోర్టల్ డెత్ జాబితాలో నమోదు చేయాలన్నారు. కుటుంబంలో ఆధార్ కార్డు బ్యాంకు ఖాతాకు లింకు చేయించుకోవాలని తెలిపారు. ఒకరి కంటే ఎక్కువ మందికి ఆ నెంబరు లింక్ అయి ఉంటే ఈ కేవైసీ పూర్తి చేయించు కున్నప్పటికీ అసంపూర్తిగా అనగా నాన్ ఈకేవైసీ జాబితాలో కనిపిస్తుంది. కావునా అదే నెంబరు ఎక్కువ మందికి లింక్ అయి ఉంటే సిబ్బంది తొలగించాలన్నారు. ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేయించాలని తెలిపారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌కు క్రిమిసంహారక మందులను గ్రామాల వారీగా సాగు చేసే పంటల విస్తీర్ణంను బట్టి కావాల్సిన పరిమాణంను నివేదికను తయారు చేసి ఉన్నతాధికారులకు పంపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్బీకే ఎంపీఈఓ ఎం.జ్యోతి పాల్గొన్నారు.

## నేడు పంచాయతీ సాధారణ సమావేశాలు

జమ్మలమడుగు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:

జమ్మలమడుగు నగర పంచాయతీ సాధారణ సమావేశాన్ని మంగళవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయ కౌన్సిల్ హాలు నందు నిర్వహిం చడం జరుగుతుందని కమిషనర్ జి.వెంకటరామిరెడ్డి తెలిపారు. సమావేశానికి ఛైర్‌పర్సన్ మరియు వార్డు మెంబర్లు పాల్గొంటారన్నారు.

## భూమిలేని దళితులకు భూములివ్వాలి



ఖాజీపేట ఏప్రిల్ 3, ప్రభాతవార్త

ఖాజీపేట మండలంలో దళితులు వ్యవసాయ కూలీలుగా పని చేసుకుంటూ ఇప్పటికీ ఎలాంటి వ్యవసాయ భూములు లేక నలభై సంవత్సరాలుగా కూలీలు గానే జీవనం కొనసాగిస్తున్నారు. దళిత కుటుం బాలకు మండలంలోని ప్రభుత్వ భూములను భూములు లేని నిరుపేద దళితులకు ఇచ్చి వారి కుటుం బాలకు జీవనోపాధిని కల్పిం చాలని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్య క్షులు గున్నంపాటి వెంకట రమణ ఖాజీపేట మండల తహసిల్దారు రమణారెడ్డి గారికి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు ఉపాధ్యక్షుడు వెంకట రమణ, మహేష్ సిఐటియు నారాయణ నాగేష్, శేఖర్, ఒబన్న పాల్గొన్నారు

## అంకాలమ్మ తిరునాళ్లలో బండలాగుడు పోటీలు

### – నిర్వాహకులు నిమ్మకాయల వెంకట సుబ్బారెడ్డి



కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:

అంకాలమ్మ తిరునాళ్ల జాతర సందర్భంగా వల్లూరు శివార్లలోని జాతర ఆవరణలో నిర్వాహకులు నిమ్మకాయల వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బండ లాగుడు పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ బండ లాగుడు పోటీలలో 11 జతల ఎద్దులు పాల్గొన్నాయని గెలుపొందిన వారికి బహు మతులు అందజేశామన్నారు. మొదటి బహుమతి మైదుకూరు వెంకటేష్ యాదవ్ రూ.50 వేలు, 2వ బహుమతి పోతిరెడ్డిపల్లికి చెందిన చాగంరెడ్డి భాస్కర్‌రెడ్డికి, 3వ బహుమతి తిప్పిరెడ్డిపల్లెకు చెందిన వద్దెమాన్ విశ్వనాథరెడ్డి, 4వ బహుమతి మైదుకూరుకు చెందిన వెంకటేష్ యాదవ్‌కు, 5వ బహుమతి బాలయ్యగారిపల్లెకు చెందిన నంద్యాల విష్ణువర్ధన్‌రెడ్డి, 6వ బహుమతి పోతిరెడ్డి పల్లెకు చెందిన మూల్యా ప్రసాద్‌రెడ్డి, 7వ బహుమతి గంగిరెడ్డి సెమిరెడ్డి, 8వ బహుమతి గెలు పొందిన వారికి బహుమతులు ప్రదానం చేశామన్నారు. ఆలయ సేవకుడు సుబ్బ రాయుడు యాదవ్ మాట్లాడుతూ మూడు రోజుల నుంచి జాతరలో ప్రత్యేక పూజలు, అన్నదానం భజన అమ్మవారి ఊరేగింపు, కొర్లబండి కార్యక్రమాల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారని తెలిపారు.

## భక్తులకు ఉచిత కూల్ మినరల్ వాటర్ పంపిణీ



కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:

గత 9 సంవత్సరాల నుంచి వల్లూరు అంకాలమ్మ తిరునాళ్ల భక్తులకు ఉచిత స్కూలు మినరల్ వాటర్‌ను అందజేస్తు న్నామని గడికోట చెన్నారెడ్డి తెలిపారు. గంగ అమృత మినరల్ వాటర్ నడుపు తున్నామని వల్లూరు మండల మల్లేశ్వర గ్రామం చెందిన చెన్నారెడ్డి చెన్నకేశవరెడ్డి యుగంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో అంకాలమ్మ తిరునాళ్లలోనే కాకుండా పుష్పగిరి పుణ్య క్షేత్రం తమకు దగ్గర అందుబాటులో ఉన్న పుణ్యక్షేత్రాల్లో మినరల్ వాటర్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

## మందులు వాడితే క్షయ నివారణ సాధ్యమే

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



క్షయ వ్యాధి ఒక అంటు వ్యాధని, క్షయ వ్యాధి సోకిన వ్యక్తి తో సాన్నిహిత్యం వలన ఈ జబ్బు వస్తుందని, ఇది ప్రధాన ఆరోగ్య సమస్య, సరైన సమయంలో గుర్తిం చి సరైన మందులు వాడితే క్షయ నివారణ సాధ్యమేనని జిల్లా ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ నాగేంద్ర కుమార్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా క్షయ వ్యాధి నివారణ కొరకు మార్చి 24 నుండి ఏప్రిల్ 13వరకు 21 రోజుల పాటు జరుగుతున్న అవగాహన కార్యక్రమాలలో బాగంగా సోమవారం ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి కాన్ఫరెన్స్ హాలులో కల్లూరు, కామనూరు, రాజుపాళెం ప్రాథమిక ఆరో గ్య కేంద్రాల సీహెచ్ఓలకు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పై విధంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వరప్రసాద్ ప్రొద్దుటూరు క్షయ నివారణ యూనిట్ సూపర్ వైజర్ మాధవ రెడ్డి మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తగిన విశ్రాంతి, క్రమం తప్పకుండా వాడాలని పోషకాహారం తీసుకోవాలని, పైవిషయా లను ప్రజలకు తెలపాలని కోరారు. కార్యక్రమంలో క్షయ నివారణ సిబ్బంది హుసేన్ భాష, మున్నా, గురుప్రసాద్ పాల్గొన్నారు.

## బస్సు ఢీకొని స్కూటరిస్టు మృతి

ఖాజీపేట ఏప్రిల్ 3, ప్రభాతవార్త




ఆర్.టి.సి అద్దె బస్సు ఢీకొట్టి వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన ఖాజీపేట లో జరిగింది. వివరాల్లోకి వెళితే సిద్దవటం మండలం జ్యోతి గ్రామానికి చెందిన గొల్లపల్లి పెద్ద ఓబయ్య(60) అనే వ్యక్తి తన మనవళ్ళని శ్రీరామ నవమి పండుగకు ఇంటికి తీసుకెళ్లి సోమవారం నాడు తిరిగి తన టి.వి.యస్ మోపెడ్ పై మనవళ్లని ఖాజీపేట మండలం అప్పనపల్లి లోని సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ లో వదిలి వెళ్లేందుకు వస్తుండగా ఖాజీపేట లోని అంబేద్కర్ సర్కిల్ వద్దకు వచ్చేసరికి ప్రొద్దుటూరు నుండి కడప కి వెళ్లే ఆర్.టి.సి. పల్లెవెలుగు బస్సు వచ్చి ఢీకొనడంతో పెద్ద ఓబయ్య అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు గాయలపాలయిన మనవళ్లు అభివర్మ, అరవిందులని హుటాహుటిన కడప రిమ్స్ కి తరలించారు.

# వ్యాపారస్థులకు అపరాధ రుసుము మినహాయింపు

కడప, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:



ఏపీలోని వ్యాపారస్థులకే కాకుండా భారతదేశం మొత్తంలోని వ్యాపారస్థు లందరికీ సీబీఐసీ మినహాయింపు ఇవ్వడం జరిగిందని ఏపీ ట్యాక్స్ ప్రాక్టీషనర్స్ అండ్ కన్సల్టెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.షరీఫ్ ఖాన్ తెలిపారు. జీఎస్‌టీ చట్టం వచ్చిన తరువాత 2017-18 నుంచి ప్రతి వ్యాపారస్థుడు రూ.2కోట్లు టర్నోవర్ దాటిన వారు ప్రతి సంవత్సరం జీఎస్‌టీఆర్-9అండ్9సి రిటర్న్స్ సెప్టెంబరులోపు దాఖలు చేయాల్సి ఉంటుంది. కానీ జీఎస్‌టీ చట్టం వచ్చి న తరువాత 2017-18 నుంచి చాలా మంది వ్యాపారస్థులు జీఎస్‌టీఆర్- 9 అండ్ 9సి దాఖలు చేయలేదు. ఇప్పుడు ఫైల్ చేస్తుంటే లక్షల్లో అపరాధ రుసుం వస్తోంది. ఏ వ్యాపారస్థుడైనా జీఎస్‌టీ రిజిస్ట్రేషన్ తీసుకున్న తరువాత వరుసగా 6 నెలల పాటు నెల వారి రిటర్న్స్ దాఖలు చేయకపోతే వారి రిజిస్ట్రేషన్‌ను డిపార్టు మెంట్ క్యాన్సల్ చేయడానికి 30 దాఖలు ఇస్తూ నోటీస్ జారీ చేసి రిజిస్ట్రేషన్ క్యాన్సల్ చేస్తుంది. ఎవరైనా స్వతహాగా రిజిస్ట్రేషన్ క్యాన్సల్ చేయ దలచిన వారు క్యాన్సల్ చేసిన తరువాత 3 నెలల్లోపు జీఎస్‌టీఆర్-10 ఫైల్ చేయాల్సి ఉంటుం ది. ఇలా చేయకపోతే గడువు తరువాత రూ.10వేలు అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంటుంది. పై మూడు విషయాల మీద గత సంవత్సరం డిసెంబరు నెల 19వ తేదీ ఢిల్లీలోని సీబీఐసీ ఛైర్మన్ వివేక్‌జోహ్రిని ఏపీ ట్యాక్స్ ప్రాక్టీషనర్స్ మరియు కౌన్సిల్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.షరీఫ్‌ఖాన్ తన రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో కలిసి ఒక రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. తరువాత కూడా ప్రతి నెలా సీబీఐసీ ఛైర్మన్‌కు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు జీఎస్‌టీ కౌన్సిల్ సెక్రటరీఆసీమా బన్సారికి వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. వీటిపై స్పందిస్తూ గత 49 జీఎస్‌టీ కౌన్సిల్‌లో తీర్మానం చేయడం జరిగింది. పైన పేర్కొన్న మూడు విషయాల మీద స్పందిస్తూ ఇంత వరకు జీఎస్‌టీ చట్టం వచ్చిన తరువాత ఢిల్లీకి వచ్చి సీబీఐసీ ఛైర్మన్‌ను కలిసిన ఇండియాలోని ఏ అసోసియేషన్ కూడా ఈ విధంగా వినతి పత్రం ఇచ్చిన వారు ఎవరు లేరని తెలియజేస్తూ మార్చి 31వ తేదీన నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. వ్యాపారస్థు లకు ఆడిటర్లకు తెలపడం ఏంటంటే మీలో ఎవరైనా జీఎస్‌టీఆర్-9 అండ్9సి-10 రిటర్న్స్ ఫైల్ చేయకుం డా ఉంటే జూన్ 30వ తేదీ లోపు ఫైల్ చేసి అపరాధరుసుం నుంచి మినహా యింపు పొందాల్సిందిగా షరీఫ్‌ఖాన్ తెలిపారు.

## సజ్జలను సన్మానించిన వైకాపా నాయకులు

**పులివెందుల, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డిని పులివెందుల వైకాపా నాయకులు సన్మానించారు. సోమవారం పులివెందులకు వచ్చిన ఆయనను ఆర్ అండ్‌బీ అతిథిగృహంలో నియోజకవర్గ వైకాపా బాధ్యుడు వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, వైస్‌ఛైర్మన్ వైఎస్ మనోహర్‌రెడ్డి, సివిల్‌సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, మార్కెట్ కమిటి ఛైర్మన్ చిన్నప్ప, కౌన్సిలరు కిషోర్, తదితరులు పూలమాలలు, శాలువాలతో సజ్జల రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ వైకాపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మద్యపాన నిషేధంపై మాట తప్పిన జగన్

**వేంపల్లె, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :**



మద్యపాన నిషేధంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాట తప్పి మడమ తిప్పారని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. సోమవార వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కాపురాల్లో మద్యం చిచ్చు పెడుతోందని, మానవ సంబంధాలు ధ్వంసమైపోతున్నాయన్నారు. అందుకే అధికారంలోకి వచ్చిన తరువాత మూడు దశల్లో మద్యాన్ని నిషేధిస్తాం.. కేవలం 5స్టార్ హోటళ్లకు పరిమితం చేస్తామని వైకాపా తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొందన్నారు. మద్యంపై ఆదాయమంటే ప్రజల రక్తమాంసాలతో వ్యాపారం చేయడమే అని ప్రజా సంకల్ప పాదయాత్ర సందర్భంగా 2017 నవంబరు 1న కర్నూలు జిల్లా దొర్నపాడులో గన్ అన్న మాటలను తులసిరెడ్డి జ్ఞాపకం చేశారు. ప్రస్తుతం జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ మద్యాంధ్ర ప్రదేశ్ అయిందని, మద్యం ఏరులై పారుతోందన్నారు. తాగుబోతుల రక్తమాంసాలతో ప్రభుత్వం వ్యాపారం ఏస్తోందని, తాగుబోతులను తాకట్టుపెట్టి బేవరేజెస్ కార్పొరేషన్ ద్వారా అప్పు తెచ్చిందన్నారు. జగన్ పాలనలో దశల వారిగా మద్యం వినియోగం పెరిగిందని, మద్యం విక్రయాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం దశలవారిగా పెరిగిందన్నారు. అమ్మఒడి, ఆసరా, చేయూత, తదితర పథకాల ద్వారా ప్రభుత్వం కుటుంబాలకు చేసే ఆర్థిక సహాయం నాన్న బుడ్డికి చాలడం లేదని విమర్శించారు. జగన్ ప్రభుత్వానికి మహిళా సాధికారత పట్ల, మేనిఫెస్టో పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే రాష్ట్రంలో మద్య నిషేధాన్ని అమలు ఏయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

**వేంపల్లె, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :**



వేంపల్లెలో పదో తరగతి పరీక్షలు సోమవారం నుండి ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. ఆయా పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు 30యాక్టు అమలు చేసి పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మండల వ్యాప్తంగా 1046మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 1043మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు ఎంఈవో బండి వీరారెడ్డి తెలిపారు. వేంపల్లెలో నాలుగు పరీక్ష కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు జరుగుతున్నాయని, పరీక్ష కేంద్రాల వద్ద సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై తిరుపాల్‌నాయక్ తన సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించి పరిస్థితులను సమీక్షించారు.

## వైభవంగా ముగిసిన గంగజాతర

**వీరపునాయునిపల్లె, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :**



మండలంలోని వీరబ్రహ్మేందపల్లెలో శనివారం నుండి జరుగుతున్న గంగ జాతర సోమవారం అత్యంత వైభవంగా ముగిసింది. గ్రామప్రజలు తమ మొక్కులను గంగమ్మకు, నల్లనమ్మకు, మారెమ్మకు, అంకాలమ్మకు మొక్కులు తీర్చుకున్నారు. అదే విధంగా గ్రామపెద్దలు గంగజాతరకు హాజరైన భక్తులకు గ్రామ ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఇక్కడకు విచ్చేసిన భక్తాదులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. సోమవారం ఉదయం గంగమ్మ, నల్లనమ్మ, మారెమ్మలను బాణసంచా డప్పు వాయిద్యాల మధ్య పార్వేట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ వీరభద్ర స్వామి పల్లకి సేవ

**రాయచోటి టౌన్, ఏప్రిల్ 03ప్రభాతవార్త:**



శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో సోమవారం స్వామి అమ్మవారి పల్లకి ఉత స్త్రవం లో భక్తులు విరివిగా పా ల్గొన్నారు. అనంతరం అ ర్చక స్వాములు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కృష్ణయ్య స్వామి, శంకర్ స్వామి, చంద్రశేఖర్‌స్వా మి, శశిధర్ స్వామి, నాగేశ ్వర స్వామి, మల్లికార్జున స్వామి, నాగేశ ్వర స్వామి, మల్లికార్జునస్వామిలు పాల్గొని స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ పోలంరెడ్డి విజయ మ్మ, ఆలయ ఈవో డి.వి. రమణారెడ్డి, పాలకమండలి సభ్యులు నాగభూషణం, సురేష్ కుమార్, ఆలయ ఈవో డి.వి. రమణారెడ్డిలు

## ఐసిడిఎస్ కేంద్రాల పిల్లలకు అమృతహస్తాలు

**పోషణపక్వాడ్ సంబరాల్లో తహశిల్దారు మురళీక్రిష్ణ**

**చిట్వేలి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త**



చిన్నపిల్లలకు సరైన పోషణ అందించి వారి ఎదుగుదలకు తోడ్పడడంతో ఐసిడిఎస్ కేంద్రాలు అమృతహస్తాలు లాంటివని మండల తహశిల్దారు మురళీకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక ఎంపిడిఒ సభాభవనంలో పోషణపక్వాడ్ సంబరాల్లో భాగంగా హెల్త్‌బేబీషో కార్యక్రమాన్ని ఐసిడిఎస్ అధికారుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. చిన్నపిల్లల ఎదుగుదల విషయంలో అంగన్వాడి సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఈ బాధ్యత వారిదేనని అన్నారు. పలురకాల చిరుదాన్యాలతో తయారు చేసిన వంటకాల రుచులను పరిశీలించి ఐసిడిఎస్ అధికారులను సిబ్బందిని అభినందించారు. తదుపరి హెల్త్‌బేబి కార్యక్రమాన్ని ప్రారంభించి అన్ని ఫార్మట్లలో పిల్లలకు బహుమతులను అందించారు.కార ్యక్రమంలో ఎంపిడిఒ మోహన్, ఎంఇఒ మహేశ్వర్‌రావు, డాక్టర్ అన్సారి, చిట్వేలి సిడిపిఒ రాజేశ్వరి, హెల్త్ సూప ర్‌వైజర్ విజయ్‌కుమార్, ఐసిడిఎస్ గ్రేడ్-1 సూపర్‌వైజర్ నిర్మల, గ్రేడ్-2 సూపర్ వైజర్ సుబ్బలక్ష్మీ, కార్యకర్తలు సుధామణి, సృజన, రాధ

## 'స్పందన' ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారం

**డ్రైనేజీ సమస్య పరిష్కరించాలంటూ ఆర్డీవోకు వినతి**

**బద్వేలు అర్బన్, ఏప్రిల్ 03 ప్రభాతవార్త :**



ప్రజా సమస్యల పరిష్కారానికి స్పందన కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించడం జరుగుతుందని ఆర్డీవో ఆకుల వెంకట రమణ అన్నారు. సోమవారం స్పందన కార్యక్రమంలో రెవిన్యూ డివిజన్ పరిధిలోని పలువురు పలు రకాల సమస్యలపై ఆర్డీవో ఆకుల వెంకట రమణకు వినతి పత్రాలు సమర్పించారు. అలాగే అనేక సంవత్సరాలుగా మైదుకూరు రోడ్‌లోని శ్రీ వాసవీ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలంటూ అపార్ట్‌మెంట్‌లో డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో చాలా కాలం నుండి అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసిన పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికి మున్సిపల్ అధికారులను పలు మార్లు కలిసినప్పటికీ నూతన డ్రైనేజీ కాలువ సమస్య పరిష్కారం కాలేదని, డ్రైనేజీ కాలువలు లేకపోవడం వలన అపార్ట్‌మెంట్‌లోని మురికి నీరు అక్కడే స్తంభించడంతో రాత్రి సమయంలో దోమల వ్యాప్తి అధికంగా ఉందని, కావున అపార్ట్‌మెంట్ వద్ద నూతన డ్రైనేజీ కాలువలను ఏర్పాటు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి.వి.ఎన్.ప్రసాద్, అడ్వకేట్ పత్తి నాగేంద్ర ప్రసాద్, తుమ్మలపెంట సురేష్ బాబు, ఎస్.వి.సుబ్బారావు, మదళ్ళపల్లె సునీల్ కుమార్, సగళా సురేష్ బాబు, బెస్తమళ్ళ సుబ్బారావు, రమణయ్యతో పాటు పలువురు డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ఆర్డీవోకు విన్నవించుకున్నారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ వాసవీ అపార్టుమెంట్‌లో నూతన డ్రైనేజీ కాలువలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. స్పందనలో వచ్చిన అర్జీలను సకాలంలోనే పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు.

## పదో తరగతి పరీక్షలు ప్రశాంతం

**ఒబులవారిపల్లె, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:**



ఓబులవారిపల్లె, ముక్కవారిపల్లె తదితర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో తహసీల్దార్ పీర్ మున్నీ సోమవారం పాఠశాలలను పరిశీలించి పదో తరగతి పరీక్షలు ఎలా జరుగుతున్నాయో పకడ్బందీ ఏర్పాట్లపై సోమవారం ఆరా తీశారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు. అన్ని కేంద్రాల్లో ప్రశాంతంగా పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు సమావేశానికి హాజరై గర్భవతులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించి వారికి అందించాల్సిన చిరుదాన్యాలు, పౌష్టికాహారాన్ని పరిశీలించారు. స్త్రీలు గర్భవతులైన సమయంలో జాగ్రత్తలు తీసుకొని ప్రభుత్వం అందించే ఫలాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రామ్మోహన్, వీఆర్వోలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్‌సెల్ అర్జీదారులకు ఉచిత భోజనం

**- బేపారి మహమ్మద్ ఖాన్**

**రాయచోటి, ఏప్రిల్ 03ప్రభాతవార్త:**



అన్ని దానాల్లో కన్నా అని వైఎస్సార్ సిపి మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహ మ్మద్ ఖాన్ అన్నారు. సోమ వారం అన్నమయ్య జిల్లా కేం ద్రమైన రాయచోటి జిల్లా కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయా లకు వచ్చే గ్రీవెన్స్ సెల్ అధికా రులను రాయచోటి శాసన సభ్యుడు గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం దాతల సహకారంతో ప్రతి స్మోవారం కొనసాగుతోంది. సోమవారంకు 14 వారాలైంది. 14వ వారం జిల్లా మైనార్టీ అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ ప్రజలకు అర్జీదారులకు రుచికరమైన భోజనం అందించారు. ఉచిత భోజనం అందించడం పట్ల ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు. బేపారి హమ్మద్ ఖాన్ తనదైన శైలిలో ప్రజలకు రుచికరమైన బోజనం అందించడం, పేద ప్రజలకు అన్ని వేళలా కుల మతాలకతీతంగా సహకరించడం అభినందనీయం.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ ఫయాజుర్ రెహమాన్, సుగవాసి శ్యాం, అన్నా సలీం, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడు గువ్వల బుచ్చిబాబు, జావిద్, అమీర్ పాల్గొన్నారు.

## చలివేంద్రాల వద్ద పరిశుభ్రత పాటించాలి

**ఆర్డీవో చేతుల మీదుగా మజ్జిగ వితరణ**

**బద్వేలు అర్బన్, ఏప్రిల్ 03 ప్రభాతవార్త :**



వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు పలు స్వచ్ఛంద సేవా సంస్థలు ఏర్పాటుచేసిన చలివేంద్రాల వద్ద పరిశుభ్రతను పాటించాలని ఆర్డీవో ఆకుల వెంకట రమణ అన్నారు. సోమవారం మధ్యాహ్నం పట్టణంలోని మైదుకూరు రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆర్డీవో పరిశీలించారు. అనంతరం ఆర్డీవో ఆకుల వెంకట రమణ మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎంతో పరిశుభ్రతను మంచినీటి చలివేంద్రాలను ఏర్పాటు చేయడం సంతోషకరం అన్నారు. మరి కొంత మంది ముందుకొచ్చి పట్టణ ప్రజల దాహార్తిని తీర్చుటకు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఆర్డీవో చేతుల మీదుగా మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టారు. చలివేంద్రం వద్ద పరిశుభ్రంగా ఉండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. చలివేంద్రాల వద్ద ఏమైనా అవసరం వచ్చినా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోషియేషన్ అధ్యక్షులు పి.వి.ఎన్.ప్రసాద్, మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, అడ్వకేట్ పత్తి నాగేంద్ర ప్రసాద్, తుమ్మలపెంట సురేష్ బాబు, జొన్నలగడ్డ సుధాకర్, సముద్రాల పుల్లయ్య, తుమ్మలపెంట సృజన్, వల్లంకొండు రాఘవేంద్ర, వంశీతో పాటు పలువురు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**రాయచోటి టౌన్, ఏప్రిల్ 03ప్రభాతవార్త:**



రాయచోటి పట్టణం రాయచోటి, వేంపల్లి రింగ్ రోడ్ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని లాయర్ అసిసె ్టంట్ రామాంజనేయులు అక్కడికక్కడే మృతి చెందారు. రాయచోటి నుంచి లక్కిరెడ్డిపల్లికు మోటర్ బైక్‌పై సోమవారం సాయంత్రం వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొన్నట్లు తెలిసింది. రామాంజనేయులుసీనియర్ అడ్వకేట్ గుమస్తాగా దాదాపు 25 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. రాయచోటి లక్కిరెడ్డిపల్లి కోర్టు పరిధిలో అందరికి పరిచయస్తుడు.భార్య ఉన్నారు. ఈయన స్వగ్రామం పెద్ద మండెం మండలం కలిచర్ల అయితే లక్కిరెడ్డిపల్లిలో నివాసం ఉంటున్నారు. ఈయన ఆకస్మాత్తుగా మరణించడంతో లక్కిరెడ్డిపల్లెలో పలువురు శోకసముద్రం లో మునిగారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాయచోటి ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పదిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

**గాలివీడు, ఏప్రిల్ 03ప్రభాతవార్త:**



పది పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నగదు బహుమతులు ప్రధానం చేయనున ్న ట్లు ఎన్ఆర్ఐ చెంచ్ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అన్ని దానాల కంటే విద్యాదానం గొప్పదని విశ ్వసించి ప్రతి ఏటా ఇచ్చే శ్రీ వెంకటేశ ్వర అకాడమిక్ ఎక్స్ లెన్స్ అవార్డును 2023 సంవత్సరానికిగాను రాయచోటి నియోజకవర్గ పరిధిలో అన్ని మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ కనబరిచి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి రూ.5,116లు, రూ. 4,116లు, రూ. 3,116లు నగదు బహుమతులు ప్రధానం చేస్తామన్నారు.విద్యా శాఖ అధికారుల సహకారంతోనే ఎంపికి ప్ర క్రియ పూర్తి చేసిన అనంతరం డిఈవో చేతుల మీదుగా ప్రశంసాపత్రం, నగదు బహుమతులు ప్రధానం

## అభయాంజనేయస్వామి ఆలయంలో ఘనంగా సీతారాముల కళ్యాణం

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త**



రాజంపేట పట్టణం ఊటుకూరు జగనన్న లేవుట్ సమీపంలోని సున్నపురాళ్ల పల్లె రామన్నగట్టు వద్ద అభయాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అభయాంజనేయస్వామి ఆలయం వద్ద మొదటిసారి సీతారాముల కళ్యాణాన్ని ఆలయ ధర్మకర్త, మిట్టమీదపల్లె మాజీ సర్పంచ్ తలపనేని చిన్నరెడ్డయ్యనాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణోత్సవాన్ని పురోహితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కళ్యాణానికి ముందు గణపతిపూజ, పుణ్యాహవచనం, కంకణదారణ కార్యక్రమాన్ని వేదమంత్రోచ్చరణలతో నిర్వహించారు. భక్తుల జయ జయ ధ్వానాల మధ్య కళ్యాణక్రతువును నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, కొల్లావారిపల్లె మాజీ సర్పంచ్ సురేంద్రనాయుడు, రాంబాబు, సింగనవారిపల్లె, మేకవారిపల్లె, సుందువారిపల్లె, మిట్టమీదపల్లె, కొమ్మివారిపల్లె, కొల్లావారిపల్లె తదితర గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## జగనన్న శాశ్వత భూ హక్కు భూముల రీసర్వే

**ఓబులవారిపల్లె, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న శాశ్వత భూ హక్కు భూ హక్కు కోసం మండలంలో గోవిందంపల్లె, పెద్దఓరంపాడు, ఎల్లాయపల్లె తదితర పంచాయతీల్లో భూముల రీ సర్వే చేయడం జరిగిందని తహసీల్దార్ పీర్‌మున్నీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోవిందం పల్లె గ్రామంలో 2వ విడత డ్రోన్ల ద్వారా భూ సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, సహకరించి గ్రామ సచివాలయాల ద్వారా మండల సర్వేయర్ భవానీ ఆధ్వర్యంలో ఈ సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, వీఆర్వో భాస్కర్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు

**రామాపురం, ఏప్రిల్ 03ప్రభాతవార్త:**



మండలంలోని ఆదర్శ పాఠశాల కస్తూరిభా బాలికల పాఠశాలలో సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఈ పరీక్షలకు మొత్తం విద్యార్థులు 381 మంది రాశారు. మండలంలో ఆదర్శ పాఠశాలలో 238 మంది విద్యర్థులకు గాను 4 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అలగే కస్తూరిభా బాలికల పాఠశాలలో 143 మంది విద్యార్థులకు ఒకరు గైర్హాజరైనట్లు ఆ పరీక్ష కేంద్రాల చీఫ్‌లు హరిబాబు, బీలునాయక్‌లు తెలిపాలి. పరీక్షా కేంద్రాల వద్ద లక్కిరెడ్డిపల్లి సిఐ వరప్రసాద్, రామాపురం ఎస్ఐ కొండారెడ్డి పోలీసు బందోబస్తు నిర్వహించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అంబేద్కర్ జయంతి సభకు ముఖ్య అతిథిగా మండిపల్లికి ఆహ్వానం

**రాయచోటి టౌన్, ఏప్రిల్ 03ప్రభాతవార్త:**



ఈనెల 14తేదీ రాయచోటి పట్టణంలోని మార్కెట్ యార్డులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న అంబేద్కర్ జయంతి సభకు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని ముఖ్య అతిథిగా పాల్గొని బడుగు, బలహీన వర్గాలకు మద్దతు పలకాలని కోరుతూ ఎపి దళిత మిత్ర సంఘం సభ్యులు స్థానిక మండిపల్లి భవన్‌లోకలిసి ఆహ్వానం పలికారు. అనంతరం మండిపల్లి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ, మండిపల్లి కుటుంబ ం బడుగు, బలహీన, దళిత, ముస్లిం మైనార్టీలకు ఎల్లప్పుడు వెన్నుదన్నుగా ఉంటుందని తెలిపారు.

## జగన్ ప్రజల్లో విశ్వాసం కోల్పోయే సోషల్‌మీడియాపై ఆశలు

**పట్టభద్రుల తీర్పును సహించలేని సర్కార్ : తెలుగుదేశం సీనియర్ నేత జగన్‌రాజు ధ్వజం**

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త**



జగన్ ప్రజల్లో విశ్వాసం కోల్పోయారని అందుకే గత ఎన్నికల్లో మోసపూరిత కుట్రలతో సోషల్‌మీడియాలో జిమ్మిక్కులు చేసి అధికారంలోకి వచ్చిన జగన్‌సర్కార్ మరోసారి ఇదే ఆలోచనతో ఆశలు పెట్టుకొన్నట్లు కనిపిస్తున్నదని రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత చమర్తి జగన్‌రాజు విమర్శించారు. ప్రజా వ్యతిరేకతను సమర్థించేందుకు జగన్‌కు అహం అడ్డు వస్తుందన్నారు. సోమవారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యేలు, మంత్రుల సమావేశంలో సెప్టెంబరు వరకు గడప గడపకు వెళ్లి ప్రజల్లోనే ఉండాలని సిఎం చెప్పడం చూస్తే ఈ నాలుగేళ్ల వైకాపా ప్రజాప్రతినిధులు జనంలో లేనట్లు స్పష్టమైందన్నారు. అందుకే జనాలను మరోసారి నమ్మించేందుకు ప్రజల ముందుకు పోవాలని సిఎం కోరుతున్నట్లు కనిపిస్తోందన్నారు. అందులోను సోషల్‌మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని చెప్పడం చూస్తే మరోసారి ఎన్నికల ముందుకు జనాలను మోసం చేసే టక్కుటమార జిమ్మిక్కులతో సిద్ధమైనట్లు తెలుస్తోందని విమర్శించారు. ప్రజా తీర్పును శిరసావహించకపోవడం చూస్తే మరోసారి అధికారంలో ఉందామని తమకేమవుతుందిలే అనే అహంబావం స్పష్టంగా బయటపడుతుందన్నారు. 108 నియోజకవర్గాల పరిధిలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగితే తాము 17 స్థానాల్లో గెలిచామని చెప్పడం చూస్తే అహంకారం ఏస్థాయిలో ఉందో తెలుస్తోందన్నారు. 4 ఎమ్మెల్సీ స్థానాలను, 108 అసెంబ్లి నియోజకవర్గాల పరిధిలో జరిగాయని, పట్టభద్రులు 4 స్థానాల్లో తెలుగుదేశం అభ్యర్థులను గెలిపిస్తే అది పెద్ద గెలుపు కాదని, వారు బలుపు అనుకొంటున్నారని జనం తమవెంటే ఉన్నారని ఎమ్మెల్యేలు, మంత్రులతో వ్యాఖ్యానించడం సిఎం బరితెగింపును స్పష్టం చేస్తోందన్నారు. పట్టభద్రుల తీర్పు ప్రజా తీర్పు కాదా అని ప్రశ్నించారు. సిఎం చెబుతున్న కుటుంబాల్లో పట్టభద్రులు ఉండరా అని వ్యాఖ్యానించారు. నారా లోకేష్ పాదయాత్రతో వణికిపోతున్న జగన్ పైకి మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. యువగళంతో జనం ముందుకు వెళుతున్న తెలుగుదేశంపార్టీ ప్రజల్లో ఆదరణ పెరిగి ప్రజాక్షేత్రంలో ముందుకు దూసుకెళుతుంటే జగన్ ఓర్వలేకున్నారని విమర్శించారు.

## శేష వాహనంపైన దర్శనమిచ్చిన ఆదిచెన్నకేశవ స్వామి

**బద్వేలు అర్బన్, ఏప్రిల్ 03 ప్రభాతవార్త :**



పట్టణ పరిధిలోని చెన్నంపల్లె వద్ద వెలసిన శ్రీ ఆది చెన్నకేశవ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు దేవాదాయ శాఖ ఈవో శివయ్య, ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ వాకమళ్ళ రంగారెడ్డితో పాటు పలువురు కమిటీ సభ్యులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారుజాము నుండే స్వామివారికి వేద పండితులు రమేష్ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే రాత్రి శేష వాహనంపైన ఆది చెన్నకేశవ స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక ఉభయదాతలుగా పంగావాండ్లపల్లెకు చెందిన తుమ్మిశెట్టి వెంకట రమణ కుమారులు పెద్ద వెంకట సుబ్బయ్య, చిన్న వెంకట సుబ్బయ్య కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకొని తమ భక్తిని చాటుకున్నారు. స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, పంగా చెన్నకృష్ణా రెడ్డి, రాఘవరెడ్డి, జయరామి రెడ్డితో పాటు పలువురు గ్రామ ప్రజలు స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ వాకమళ్ళ రంగారెడ్డి, కమిటీ సభ్యులు మల్లు వసుంధరమ్మ, తుమ్మిశెట్టి వెంకట రమణ, పెదుళ్ళపల్లె సుశీలమ్మ, నాగదాసరి కృష్ణ కుమారితో పాటు పలువురు కమిటీ సభ్యులు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ ప్రజలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో కాంట్రాక్ట్ కార్మికుడు మృతి

**అధికారుల నిర్లక్ష్యమే కారణమంటూ కుటుంబ సభ్యుల ఆరోపణ**

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త**



మండలంలోని శేషమాంబపురం వద్ద మరమ్మతులు చేసేందుకు విద్యుత్తు స్తంభాన్ని ఎక్కిన ఓ విద్యుత్తు కాంట్రాక్టు కార్మికుడు కరెంట్ షాక్‌తో దుర్మరణం చెందాడు. వివరాల్లోకి వెళితే శేషమాంబపురం చెక్‌పోస్టు వద్ద మరమ్మతు పనుల కోసం సతీష్ అనే అసిస్టెంట్ లైన్‌మెన్ ఎల్‌సి తీసుకొన్నాడు. అయితే సతీష్ మరమ్మతులు చేసేందుకు గంగయ్య అనే కార్మికుడిని కరెంట్‌పోల్ ఎక్కించారు. ఎల్‌సి తీసుకున్న విషయంలో జరిగిన పొరపాటుతో గంగయ్య కరెంట్‌షాక్‌కు గురయ్యాడు. కరెంట్ పోలు ఎక్కిన వెంటనే విద్యుత్తు సరఫరా కావడంతో పోలుమీద నుంచి కింద పడ్డాడు. దీంతో తీవ్ర గాయాలకు గురయ్యాడు. వెంటనే స్థానికులు ఆటోలో రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే విద్యుత్తుషాక్‌తో గంగయ్య ముక్కు, చెవుల నుండి రక్తస్రావం ఎక్కువ కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. అధికారుల నిర్లక్ష్యం వల్లే తమ కొడుకు మృతిచెందాడని ప్రభుత్వాసుపత్రి వద్ద గంగయ్య కుటుంబ సభ్యులు విలపిస్తూ చెప్పారు. గంగయ్య మృతికి కారకులైనవారిని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా పోషక్‌పక్వాడ్ చివరిరోజు

**పుల్లంపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త**

మండలంలో పోషక్‌పక్వాడ్ కార్యక్రమాన్ని చివరిరోజు మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయ సభాభవనంలో ఘనంగా ఆశాఖ సూపర్‌వైజర్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహశిల్దారు నరసింహకుమార్, ఎంపిడిఒ ప్రకాశం, సిహెచ్‌ఒ రాజాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింహకుమార్ మాట్లాడుతూ చిరుదాన్యాల మీద ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండి వాటిని ఆహారంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యం ఎంతో మెరుగుపడుతుందన్నారు. బాలింతలు, గర్భవతులు చిరుదాన్యాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మణెమ్మ మాట్లాడుతూ మార్చి నెల 20వ తేదీ నుంచి ఏప్రిల్ నెల 3వ తేదీ వరకు వత్తలూరు, పుల్లంపేట సెక్టార్లలో చిరుదాన్యాలపై అవగాహన కార్యక్రమాన్ని అంగన్వాడి సెంటర్‌ల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించామని అన్నారు. ప్రతిఒక్క బాలింత, గర్భవతులు, పిల్లల తల్లులు చిరుదాన్యాల ఆహారం స్వీకరించడం వల్ల ఎంతో ఆరోగ్యంగా ఉండడమేగాకుండా వారి పిల్లలు కూడా ఎంతో పరిపుష్ఠిగా ఉంటారన్నారు. పుల్లంపేట సెక్టార్ సూపర్‌వైజర్ నిర్మలాదేవి మాట్లాడుతూ చిరుదాన్యాల వల్ల ప్రతిఒక్కరు ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడమేగాకుండా వారి పిల్లలు కూడా అనారోగ్యపాలు కాకుండా ఎంతో శక్తివంతులుగా పెరుగుదలలో కనిపిస్తారన్నారు. కార్యక్రమంలో తహశిల్దారు, ఎండిఒతో పాటు సిహెచ్‌ఒ రాజా, పిహెచ్‌ఎన్, సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి, సింగిల్‌విండో ప్రెసిడెంట్ సుదర్శన్, పుల్లంపేట ఎంపి టిసి, అంగన్వాడి కార్యకర్తలు, ఎఎన్ఎం, ఆశావర్కర్‌లు, గర్భవతులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.




